**సంస్థ పేరు : మున్నూరుకాపు మహిళా పరస్పర సహాయ వినియోగదారుల సహకార సంఘం లిమిటెడ్**

( మున్నూరుకాపు మహిళా మ్యాక్స్ సొసైటీ)
Govt., Regd.No. TG/RRD/
MACS/2024 - 88/ CONSU

రిజిస్టర్డ్ ఆఫీసు : ఇంటి నెం.1-11-97 %-% రోడ్ నం.1,
బాపూనగర్, సరూర్ నగర్, హైదరాబాద్ - 500035

సొసైటీ పరిధి : తెలంగాణ రాష్ట్రం 33 జిల్లాలు,

పైలట్ ప్రాజెక్టు : హైదరాబాద్

**స్ఫూర్తి :** స్వచ్ఛంద సేవారత్న పుటం పురుషోత్తమ రావు పటేల్ ఆలోచన మేరకు మహత్తర లక్ష్యంతో ఆవిర్భవించిన సంస్థ

**లక్ష్యం :** రైతులకు లాభం చేకూరేలా గిట్టుబాటు ధరలకు పంట ఉత్పత్తులను కొని, మధ్య దళారులు లేకుండా కల్తీ లేని నాణ్యమైన సరుకులను నేరుగా వినియోగదారులకు అందించడం.

**పరిచయం :** మనం మున్నూరు కాపులం, అంటే భూమి పుత్రులం.

మనది ఆరుగాల శ్రమించి పంటలు పండించే రైతు కులం.

మనం హలాలు దున్ని, పొలాలు పండించి సమాజానికి పట్టెడన్నం పెట్టే రైతు బిడ్డలం.

మన మున్నూరు కాపులంతా రైతు కుటుంబాల వారే. మనలో అత్యధికశాతం వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తుంటారు. అయితే, కరువు కాటకాలను, వాతావరణ పరిస్థితులను తట్టుకొని ఎండనకా, వాననకా, రాత్రింబవళ్లు రైతు కుటుంబమంతా పొలంలో కష్టపడితేనే పంట పండుతుంది. ఇంత శ్రమించాకనే పంట చేతికొస్తది. కానీ, చేతికొచ్చిన ఆ పంటకు మార్కెట్లో సరైన గిట్టుబాటు ధరలు రాక అందరికీ అన్నంపెట్టే మన రైతులు.. చివరకు అన్నమో రామచంద్రా అని దు:ఖించే పరిస్థితి వస్తున్నది.

ఇవాళ ఈ దేశంలో అన్ని వస్తువులను తయారు చేసే వారికి ఆ వస్తువులకు ధర నిర్ణయించి అమ్ముకునే హక్కు ఉంటుంది. కానీ, మన రైతులకు మాత్రం ఆ హక్కు లేదు. రైతులు ఎంత కష్టపడి పంటలు పండించినా, మార్కెట్ కు తీసుకొచ్చే సరికి ధరను నిర్ణయించేది మాత్రం మధ్య దళారులు, పంటను కొనుగోలు చేసే వ్యాపారులే. అంతే కాదు, రైతుల పంటలను తక్కువ ధరకు కొన్న ఆ వ్యాపారులు అక్రమ సంపాదన కోసం, అందులో ఎంత వీలైతే అంత కల్తీ చేసి వినియోగదారులకు అమ్ముతుంటారు. దీంతో ఇన్నాళ్లూ ఉన్న ఊళ్లల్లో ఉండి, ఉద్యోగాల కోసం, బతుకుదెరువు కోసం నగరాలకు వచ్చి కిరాయి ఇండ్లల్లో నివసిస్తున్న మనం కూడా ఏమీచేయలేక వ్యాపారులు అమ్మే కల్తీ సరుకులనే కొనుక్కొని తినాల్సిన దుస్థితి వచ్చింది. అటు మన రైతుల పంటలకు సరైన ధర రాదు, ఇటు మనకు అందేవి కూడా కల్తీ సరుకులే కావడంతో ఆరోగ్యం దెబ్బతింటున్నది. ఇందులో బాగుపడేది మాత్రం అవినీతితో కల్తీ చేసే మధ్య దళారులైన వ్యాపారులే.

ఈ దుస్థితిని రూపుమాపి, అటు రైతుల పంటలకు మంచి ధరను అందించాలని, ఇటు వినియోగదారులకు కూడా తక్కువ ధరల్లో కల్తీలేని పంట సరుకులని నేరుగా అందించాలని గొప్ప సంకల్పం తీసుకున్నది మన మున్నూరుకాపు మహిళా మ్యాక్స్ సొసైటీ. అదే రైతు పంట పొలం నుంచి నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను... నేరుగా తక్కువ ధరలో ప్రజలకు అందించే “ ప్రజా బజార్”

రైతులకు, వినియోగదారులకు దశ దిశ చూపించేందుకు మన మున్నూరుకాపు మహిళా మ్యాక్స్ సొసైటీ చేపడుతున్న ఈ కార్యక్రమం ఆషామాషీ వ్యవహారం ఏమీ కాదు. మహిళలందరి సహకారం ఉంటే మాత్రం.. ఇది అవలీలగా విజయవంతం అయ్యే కార్యక్రమమే.

ముఖ్యంగా మున్నూరుకాపు రైతులు పండించిన పంటలను మంచి గిట్టుబాటు ధరలతో మన మ్యాక్స్ సొసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు చేసి, మధ్యవర్తులు లేకుండా వాటిని మన కుటుంబాల వారికి నేరుగా సరఫరా చేయడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం.

(పంట ఉత్పత్తిదారులకు - వినియోగదారులకు మధ్యలో ఎలాంటి దళారులు లేని సమాజాన్ని ఏర్పాటు చేయడమే ఈ సొసైటీ ఉద్దేశ్యం ) దీంతో తమ పంటలకు దళారుల కమీషన్ కటింగ్ లేకుండా మంచి ధర వస్తే రైతులు సంతోషిస్తారు. మనకు కూడా రైతుల పంట పొలం నుంచే డైరెక్టుగా కల్తీలేని సరుకులు అందుతాయి. దీంతో మన ఆరోగ్యాలు బాగుంటాయి. అదే సమయంలో మున్నూరుకాపు మహిళా మ్యాక్స్ సొసైటీ సభ్యులైన మహిళలు కూడా తమ కాళ్లపై తాము నిలబడి, ఆర్థికంగా స్థోమత పెంచుకునే అవకాశం కలుగుతుంది.

ఈ “ ప్రజా బజార్ ” మొదటి దశలో పైలట్ ప్రాజెక్టుగా హైదరాబాద్ నగరంలో నివసిస్తున్న మన కుటుంబాల వారికి నాణ్యమైన నంబర్ 1 బియ్యం, కంది పప్పు, పెసర పప్పు, శనగ పప్పు, చింతపండు, కారం, పసుపు తదితర నిత్యావసర వస్తువులను నేరుగా అందించవచ్చు.

**సభ్యత్వం :** ఇది వ్యాపార సంస్థ కాదు. సభ్యులకు పరస్పర సేవలందించే సహకార సంస్థ మాత్రమే. మున్నూరుకాపు మహిళా మ్యాక్స్ సొసైటీలో సభ్యత్వం (షేర్) తీసుకున్న వారు మాత్రమే సొసైటీ సేవలు పొందటానికి అర్హులు. 1 షేర్ విలువ = 100 రూపాయలు మాత్రమే. ఒక సభ్యురాలు 10 షేర్లు కొనడానికి మాత్రమే అర్హులు, షేర్లు కొన్నవారికి మాత్రమే సొసైటీలో ఓటు హక్కు ఉంటుంది. మహిళలే కుటుంబాలను చక్కగా నడుపుతుంటారు, వారికే కుటుంబ అవసరాలు తెలుస్తాయి కాబట్టి ఈ సంస్థకు మహిళలే నాయకత్వం వహిస్తారు. అవసరమైన సందర్భంలో పెద్దల సలహాలు, సూచలు స్వీకరిస్తుంటారు.



**పుటం పురుషోత్తమరావు పటేల్**
ముఖ్య కార్య నిర్వహణ అధికారి (CEO)
Cell : 996399 4779, 901010 5469

**ఏటిగడ్డ అరుణా పటేల్**
చైర్ పర్సన్
Cell : 93 9999 6616

**మున్నూరు కాపు పరస్పర సహకార పొదుపు మరియు పరపతి సంఘం లిమిటెడ్ ఏర్పాటు చేయడానికి వివిధ ప్రాంతాలు పర్యటనలు, ప్రమోషన్స్, అవగాహన సదస్సులు, మీటింగులు**



శ్రీ రౌతు కనకయ్య ఫార్మర్ డైరెక్టర్ పవర్ నాలెడ్జ్ సెంటర్ గారు సోసైటీ కేంద్ర కార్యాలయంలో పరపతి సహకార సంఘం ఏర్పాటు అవశ్యకత వివరిస్తున్న దృశ్యం



నల్లగొండ పట్టణంలో జిల్లా అధ్యక్షులు వాసుదేవుల వెంకటనర్సయ్య ఫార్మర్ డిప్యూటీ డైరెక్టర్ సోషల్ వేల్ఫేర్ గారు వారి కార్యవర్గం సమావేశంలో పరపతి సహకార సంఘం ఏర్పాటు అవశ్యకత వివరిస్తున్న దృశ్యం



మునుగోడు నియోజకవర్గం నాంపల్లి గ్రామములో శ్రీ వద్దిరాజు రవిచంద్ర గారితో కలిసి పరపతి సంఘం ఏర్పాటు అవశ్యకత వివరిస్తున్న మహిళలను చేర్చే విషయం చర్చిస్తున్న దృశ్యం



కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మామిండ్ల అంజయ్య మాజీ చైర్మన్ ఎం.పి.సి.ఎస్ తో కలిసి పరపతి సంఘం ఏర్పాటు అవశ్యకత వివరిస్తున్న దృశ్యం



ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్ వారి శ్రీమతి జయశ్రీ గారి ఇంటిలో ఆత్మీయంగా కలిసి పరపతి సంఘం ఏర్పాటు అవశ్యకత వివరించిన తరువాత సన్మానం పొందిన దృశ్యం



మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మామిండ్ల శ్రీనివాస్ తో కలిసి ఆ జిల్లా సమావేశం నిర్వహించి పరపతి సంఘం ఏర్పాటు అవశ్యకత వివరిస్తున్న దృశ్యం

**మున్నూరు కాపు పరస్పర సహకార పొదుపు మరియు పరపతి సంఘం లిమిటెడ్ ఏర్పాటు చేయడానికి వివిధ ప్రాంతాలు పర్యటనలు, ప్రమోషన్స్, అవగాహన సదస్సులు, మీటింగులు**




కీసర శ్రీ రామాలింగేశ్వరా క్షేత్రంలోని జిల్లా పరిషత్ అతిథి గృహం ప్రాంగణంలో డైరెక్టర్‌లకు పరపతి సంఘం ఏర్పాటు అవశ్యకత వివరిస్తున్న దృశ్యం



కీసర శ్రీ రామాలింగేశ్వరా క్షేత్రంలోని జిల్లా పరిషత్ అతిథి గృహం ప్రాంగణంలో డైరెక్టర్‌లకు పరపతి సంఘం ఏర్పాటు అవశ్యకత వివరిస్తున్న దృశ్యం



కీసర శ్రీ రామాలింగేశ్వరా క్షేత్రంలోని జిల్లా పరిషత్ అతిథి గృహం ప్రాంగణంలో డైరెక్టర్‌లకు పరపతి సంఘం ఏర్పాటు అవశ్యకత వివరిస్తున్న దృశ్యం



కీసర శ్రీ రామాలింగేశ్వరా క్షేత్రంలోని జిల్లా పరిషత్ అతిథి గృహం ప్రాంగణంలో డైరెక్టర్‌లకు పరపతి సంఘం ఏర్పాటు అవశ్యకత వివరిస్తున్న దృశ్యం




కీసర శ్రీ రామాలింగేశ్వరా క్షేత్రంలోని జిల్లా పరిషత్ అతిథి గృహం ప్రాంగణంలో డైరెక్టర్‌లకు పరపతి సంఘం ఏర్పాటు అవశ్యకత వివరిస్తున్న దృశ్యం



కీసర శ్రీ రామాలింగేశ్వరా క్షేత్రంలోని జిల్లా పరిషత్ అతిథి గృహం ప్రాంగణంలో డైరెక్టర్‌లకు పరపతి సంఘం ఏర్పాటు అవశ్యకత వివరిస్తున్న దృశ్యం